Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 29-12-42 * No. 241

ఉత్తరాఫ్రికానుండి శత్రువును తరిమివేయు సంకల్పము

పాకిస్థానును హిందువు లెన్నటికి అంగీకరింపరు

అల్పసంఖ్యాకులకు జనసంఖ్యను బట్టి ప్రాతినిధ్య ముండవలెను

హిందూమహాసభ వార్షికసమావేశంలో అధ్యక్షులు సావర్కరుగారి ప్రసంగం

కాన్పూరు, డిసెంబరు 29:—

నేడు కాన్పూరులో వి. డి. సావర్కరుగారి అధ్యక్షతక్రింద అఖిలభారత హిందూమహాసభ 24 వ సమావేశము ప్రారంభమైనది.

సావర్కరుగారు తమ అధ్యక్షోపన్యాసంలో ముస్లింలీగువారి పాకిస్థాను కోరికను ఖండించుచు పాకిస్థాను నిమిత్తము ముస్లిములీగు పట్టు పట్టినయెడల మహాసభవారిటుల సౌభాగ్రములపై నిలవబడి ప్రకటించెద రనిరి.—

ముస్లిములీగువారు మాతోచేరినను చేరకపోయినను వారు ప్రతికూలురుగా నుండినను మేము స్వాతంత్ర్యమును జడపెదము. దానిని మేము కాపాడెదము. ఇండియాదేశము మిక్కిలి బలిష్ఠమైన స్వతంత్రదేశముగా నుండగలదు. అమెరికాలో నీగ్రోలు నీగ్రోస్థానమును కోరినచో అమెరికా దొరతనమువారు వెంటనే రాజద్రోహులని వారి నెటులనడచివేసెదరో అటులనే ముస్లిములు పాకిస్థానమును కోరినయెడల భారత స్వతంత్రప్రభుత్వమువారు రాజద్రోహులైన ముస్లిముల నడచివేసెదరు.

పాకిస్థాను సిద్ధాంతాన్ని హిందూమహాసభ అంగీకరింపదు

సావర్కరుగారు తమ అధ్యక్షోపన్యాసములో ఇంకను ఇట్లుచెప్పిరి:—

"భారత ముస్లింలీగువారు కోరుచున్న పాకిస్థాను విధానమునకు భారత హిందూ మహాసభవా రెన్నటికిని గూడ సమ్మతింపజాలరు.

"సర్ స్టాఫర్డ్‌క్రిప్స్‌గారు యిండియాకు వచ్చినప్పుడు బ్రిటను యుద్ధమంత్రివర్గమువారు నిర్ణయించిన భారతరాజ్యాంగవిధానమును వెల్లడిచేసిరి. పాకిస్థానసూత్రమును బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించినట్లు అపుడే యిండియాలో మొదటిసారి తెలిసినది. ఇండియా యూనియనునుండి విడిపోవుటకు రాష్ట్రములకు హక్కు కలదని ఆ విధానములో నున్నది. అందువలననే మహాసభవా రావిధానమును పూర్తిగా తిరస్కరించిరి. తాము యూనియనునుండి విడిపోవలెననిగోరుట కు ప్రతిరాష్ట్రమునకును స్వయంనిర్ణయాధికారముండవలెనను విషయమును కాంగ్రెసు మొదలైన రాజకీయపక్షములవారు పరోక్షముగా నంగీకరించిరి. దీనికి మహాసభవా రెన్నటికిని అంగీకరించరు. ఇది నిశ్చయము.

హిందూమహాసభ కర్తవ్యము

పాకిస్థానును గురించి ముస్లిములీగువారు పట్టుబట్టినయెడల దానిని ప్రతిఘటించునట్టి బాధ్యతనంతను మహాసభవారొక్కరే వహించవలసియుండును. ఇట్టి పరిస్థితి కలిగిన యెడల మహాసభవా రెన్నడును వెనుదీయరు. హిందువులలో కాంగ్రెసుపక్షముతో సంబంధముగలవారును కృత్రిమమగు జాతీయతనారాధించుచున్నవారును యీవిషయములో మన కిట్టిసహాయమును చేయరు. వీరు మనఃపూర్వకముగా పాకిస్థాను కంగీకరించెదరు. ఈ రీతిగా వీరు మనకు గొప్ప అపకారమును కూడ చేసెదరు. హిందువులుగూడ పాకిస్థాను కంగీకరించిరను దురభిప్రాయము వీరి మూలమున యితర దేశములవారికి కలుగును. గనుక, అత్యధికసంఖ్యాకులైన హిందువులను మనము మహాసభలో చేర్చి దీనికి బలము చాల అధికమగునట్లు చేయవలెను.

'అఖండ హిందూస్థాన్' ఆశయం

అఖండ హిందూస్థానమే మన ఆశయము. భారతమాతకు కృతఘ్నులుగాని బిడ్డలు హిందూమహాసభవా రొక్కరే. అఖండ భారతమును మరెవ్వరునుకూడ కాపాడరు. భారతదేశమును విభజించిన యెడల మన దేశమునకు స్వాతంత్ర్యము లభించినను నిష్ఫలమే. అఖండ భారతదేశమును అఖండ భారతజాతియును ముఖ్యతమములు.

బ్రిటిషువారి పరిపాలనమును మనము కోరకున్నను అది యెటుల మన తలపై పడినదో అటులనే పాకిస్థానమునూడ మన తలపైన బడవచ్చును. మన దేశములో బ్రిటిషువారి పరిపాలనము జరగుచున్నను స్వాతంత్ర్యము కొరకు పోరాడుటకు మనకు గల హక్కు యెటుల తొలగలేదో అటులనే పాకిస్థానుకు ప్రతికూలముగా పోరాడుటకు మనకు గల హక్కు తొలగదు. మనము దేశద్రోహులము కాగూడదు. మన అంతరాత్మలను చంపుకొని మనము యితర విధానములకు అంగీకరించి వాటిలో సంతకములు చేయగూడదు. నూటికిన్ని స్థానము లుండవలెనని అనేక విధములైన సూచనలిపుడు పుక్కలుగుడుసువలె లెక్కకు మిక్కిలిగా బయలుదేరుచున్నవి. ఖంగారువలననో పిరికితనమువలననో కొంద రిట్టి సూచనలనుచేయుచున్నారు. వీటికి మనము లొంగకుండ నుండగలిగిన యెడల కేవలము మనబలమువలన అచిరకాలముననే మన దేశము అఖండ భారతముగా నిలచియుండును.

పాకిస్థానువలన కలుగగల ప్రమాదములు

రాష్ట్రీయ పునర్విభజనము హానికరము కాదు. భారత యూనియనునుండి విడిపోవుటకు హక్కు కల స్వయంనిర్ణయాధికారమును రాష్ట్రములకిచ్చుట మాత్రము మిక్కిలి హానికరము. భాష, రక్షణ ఆర్థిక సమస్యలను బట్టి రాష్ట్రములను మరల విభజించుటకు మనకెట్టి అభ్యంతరము లేదు. కాని ఈ విభజనము వలన జాతీయ బలమునకును ఏకీభావమునకును భంగము కలుగగూడదు. జాతీయతపట్లను హిందువులపట్లను ప్రజలలో ప్రతికూలభావములు కలుగగూడదు. భారత యూనియనునుండి విడిపోవుటకు ఒక రాష్ట్రమున కధికారముండునెడల అఖండభారతము యేర్పడజాలదు. ముస్లిముల జనసంఖ్య మిక్కిలి హెచ్చుగా నుండిన ప్రతి ప్రాంతమునందును ఒక ప్రత్యేక స్వతంత్రప్రభుత్వ మేర్పడును. భారతయూనియను కివి అన్నియునుగూడ ప్రేమామాత్రములే యగును. పాకిస్థానమునకు మన మంగీకరించిన వంటనే ప్రతిమతము వారును ప్రతి పక్షమువారునుకూడ ప్రత్యేక స్థానములను కోరకమానరు. భారతదేశము ఛిన్నాభిన్నముగా చేయబడును. వేయేల, ప్రతిరాష్ట్రము

(4 వేజి చూడుడు)

జెనరలు గిరాడ్, జెనరలు డీగాలీ సైన్యాలు కలిసి పనిచేయును

ఉభయ సేనానులప్రకటనలు

ఫ్రాన్సు అంతయు ఏకం కావలెనను ఉద్బోధ

(ప్రత్యేక విలేఖరి)

లండను, డిసెంబరు 28:—

ఉత్తరాఫ్రికామిత్రమండలి ప్రధానకార్యాలయంలో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ జెనరలు గిరాడు యిట్లు చెప్పెను:—

"ఉత్తరాఫ్రికాలో ఉన్న ఫ్రెంచిసేనలు యిప్పుడు చేస్తున్న ఆలోచనల ప్రకారం జెనరలు డీగాలీసేనలతో కలసి పనిచేయవలసిన అవసరం ఉంది. ఉత్తరాఫ్రికాలో ఫ్రెంచిసేనలు సుమారు మూడులక్షలున్నారు. జనవరిలో అమెరికానుంచి కావలసిన ఆయుధపరికరాలన్నీ వస్తవి. యూరోపు దండయాత్రలో మిత్రమండలి సేనలతో కలసి పోట్లాడటానికి ఫ్రెంచిసేనలు సిద్ధంగా ఉన్నవి. ఉత్తరాఫ్రికానుంచి ఆక్సిసు సేనలను వెళ్లగొట్టటానికి, ఫ్రాంసునుంచి జర్మనులను వెళ్లగొట్టటానికి ఆతురపడుచున్నవి.

జెనరలు డీగాలీ ప్రకటన

లండను, డిసెంబరు 28:—

జెనరలు డీగాలీ యీరాత్రిబ్రాడుకాస్టు ఉపన్యాసంలో మాట్లాడుతూ జెనరలు గిరాడు సుప్రసిద్ధ ఫ్రెంచి సైనికాధిపతి అని చెప్పి ఫ్రెంచిసైన్యం, నౌకాదళం, విమానదళం అంతా ఒకటి అని తలంచి యేకంగా పనిచేయవలెనని కోరిరి. తాత్కాలికంగా ఒక ఫ్రెంచి అధికారవర్గమును విస్తరించి నియమించవలెనని చెప్పిరి.

ఫ్రాన్సు ఐక్యత సందేశం

ఫ్రాంసు అంతా ఒక్కటి అనిన్ని, అవిభాజ్యమనిన్ని తెలుసుకోవలెను. ఫ్రెంచి

విమానం ఒక్కటె దెబ్బ తిన్నది.

ఆంతకుముందొక విమానయుద్ధంలో 4 శత్రు ఫైటరువిమానాలు పడిపోయినవి.

న్యూబ్రిటను జకినోబేయందు శత్రువిమానంపై మన విమానాలు ఫిరంగిగుండ్లు ప్రేల్చినవి. సెంటు జార్జికాల్వవద్ద ఐదు శత్రువిమానాలువచ్చి దాడిచేసి విఫలమయినవి.

టిమూరు మనవిమానాలు లాయివాయి వద్ద శత్రుసప్లయి మోటారులపై గుండ్లు ప్రేల్చినవి.

రేబాల్‌పై దాడి

3 నౌకలు చెడగొట్టబడెను

లండను, డిసెంబర్ 29:—

పశ్చిమతీరంగమున మిత్రవిమానాలు రెబాలులో జపాను క్రూయిజరును నాశనంచేసి నట్లెంచబడుచున్నది. నిన్నను శత్రు యుద్ధనౌకలు న్యూగినీతీరానికి వచ్చి మిత్రబళమందున్న బునాగ్రామంపై దాడిచేసినవి.

బునా విమానాశ్రయం రక్షించుచున్న జపానుసేన తప్పించుకొనుటకు ప్రయత్నించి విఫలమయ్యెను.

టిమూరునందు లాయివాపై రెండోసారి మనవిమానాలు దాడిచేసినవి.

కిస్కాపై దాడి

ఉత్తర పశ్చిమతీరమందు 26 వ తేదీన అమెరికను క్రొత్తరకం విమానాలు కిస్కా దీవియందున్న జపాను కట్టడములపై ఫిరంగి గుండ్లు ప్రేల్చినవి. రెండు విమానాలు పోయినవి. కాని ఒక వైమానికుడు రక్షింపబడెను.

(2 వ పేజి చూడుడు)

ఫ్రెంచి సోమాలీలాండులో బ్రిటిషు, డీగాల్ సేనల ప్రవేశం

విషీ, డిశంబరు 29:—

బ్రిటిషు, డీగాల్ సేనలు ఫ్రెంచి సోమాలీలాండులో ప్రవేశించినట్లు విషీరేడియో ప్రకటించెను.

డిసెంబరు 27న ఒక ఆంగ్లో డీగాలిస్టు విమానం జిబూటీ పట్టణంమీద యెగిరి, ఆ కాలనీలో సేనలు ప్రవేశించినట్లు ప్రకటించుచు కరపత్రముల వెదజల్లినట్లు రేడియోలో చెప్పెను.

ఉదయం ఆ ప్రాంతముల విమానాలు తిరిగెను. సాయంత్రం 6 గంటలకు ఆంగ్లో, డీగాలిస్టుసేనలు ప్రధానరక్షణశ్రేణి పడమరగా మూడు కైలామీటర్ల దూరమునన్న స్థానరముల జేరెను.

కలకత్తాపై అయిదో దాడి

(*)

చిట్టగాంగ్, ఫెని, తూర్పు బెంగాలు గ్రామాలపై బాంబులు

నష్టం స్వల్పమని ప్రభుత్వ ప్రకటన

కలకత్తా, డిశంబరు 28:—

కలకత్తాపై జరిగిన అయిదవదాడిగూర్చి సైనికాధికారులీక్రింది ప్రకటన గావించిరి:—

డిసెంబరు 28 తేదీ వేకువజామున బహుకొద్ది శత్రువిమానములు కలకత్తా ప్రాంతముపై దాడిగావించెను. ఆర్. ఏ. ఎఫ్. ఫైటర్లువెళ్లి అడ్డగించెను. విమానవిధ్వంసక శతఘ్నికలుగూడ బారుచేయబడెను. దాడి కొద్దికాలము మాత్రమే జరిగెను.

నగరము వెలుపల కొద్దిబాంబులు వేయబడెను. ఆస్తికి బహు స్వల్పనష్టము కలిగెననియు, గాయపడినవారి సంఖ్య, మరణించినవారిసంఖ్య ఫదిలోపనియు తెలియుచున్నది.

చిట్టగాంగ్, ఫెనీలపైదాడి

ఈదాడితోబాటు చిట్టగాంగ్, ఫెనీలపై గూడ దాడులు జరిగెను. చిట్టగాంగుపై జరిగిన దాడి స్వల్పదాడియనియు, నదికి దగ్గరగానున్న ప్రాంతములమీద మాత్రము కొద్దిగా బాంబులు పడెననియు ప్రథమ వార్తలవలన తెలియుచున్నది. ఎక్కువ నష్టము కలుగలేదు. నష్టపడినవారి సంఖ్య, గాయపడినవారి సంఖ్య బహుస్వల్పము. ఫెనీపై జరిగినదాడి బహుస్వల్పదాడియని తెలిసినది. వివరము లేవియు నింతవరకు తెలియలేదు.

తూర్పు బెంగాలుపై దాడి

న్యూఢిల్లీ, డిసెంబరు 28:—

ఇండియా జాయింటు కమాండు యుద్ధ ప్రకటనలు ఈ క్రింది విధముగాకలదు:—

నేడు వేకువజామున కలకత్తాపై చిన్న దాడి జరిగిన సమయమున మరికొన్ని శత్రు విమానములు తూర్పు బెంగాలు మీదికి వచ్చెను. రెండు స్థలములలో బాంబులు వేయబడెను. ఆస్తికి స్వల్పనష్టము కలిగెను, గాయపడినవారి సంఖ్య, మరణించినవారి సంఖ్య స్వల్పము.

కలకత్తానుండి వెళ్లిపోవువారికి యేర్పాటులు

కలకత్తానుండి వెళ్లిపోవువారికి చేయబడిన యేర్పాటులను తనిఖీ చేయుటకుగాను నిన్న రెవెన్యూమంత్రి గౌ॥ పి. ఎన్. బెనర్జీగారును, సివిల్ ఎనాక్యుయేషనుశాఖ డైరెక్టరు బి. ఆర్. సేనుగారును మోటారు మీద బర్డ్వాను వెళ్లిరి. త్రోవలో వారు చిన్‌సూరా ఏ. ఆర్. పి. కార్యస్థానమును దర్శించి జిల్లామేజిస్ట్రేటుతో స్థితిగతులను గూర్చి చర్చించిరి.

బర్డ్వానులో వారు రైల్వేస్టేషనుకు వెళ్లి రైల్వేఅధికారులతోను, జిల్లామేజిస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంటులతోను స్థానిక సమస్యలను చర్చించిరి. ప్రజలసహాయార్థము బర్డ్వానులో నేర్పరుపబడినసంస్థ యెట్లు పని చేయుచున్నదోగూడ వారుచూచిరి. ఇంతవరకు కలకత్తానుండి వెళ్లిపోయినవారిసంఖ్య మితముగానే యుండెను. వీరందరికి స్థానికాధికారులు తగినయేర్పాటులు చేయగలిగియుండిరి. ప్రభుత్వమువారు స్థితిగతులను జాగ్రత్తగా కనిపెట్టియున్నారు.

మోటార్లు నడుపువారికి హెచ్చరిక

విమానదాడి హెచ్చరిక జరిగినప్పుడు మోటారులు నడుపువారు అతివేగముగా

(3 వ పేజి చూడుడు)

కొత్తప్రధాని ఎవరు?

(:)

సర్ నూన్‌గారు నియమింపబడెదరా?

బేగంషా నవాజుగారికి రాజప్రతినిధి కార్యవర్గసభ్యత్వం

(మా ప్రత్యేక విలేఖరి)

ఢిల్లీ, డిశంబరు 28 —

త్వరలోనే యూనియనిస్టు పక్షమువారి సభ జరుగును. వారు నూనుగారిని నాయకుడుగ నుండవలెనని కోరెదరని తెలియుచున్నది. రాజప్రతినిధి కార్యసంఘములో నూనుగారు దేశరక్షణశాఖ సభ్యుడుగా నున్నారు.

సర్ ఫిరోజుఖాను నూనుగారు నేడు మధ్యాహ్నము లాహోరువచ్చిరి. వీరిక్కడ మూడురోజు లుందురు. వీరు శ్రీ॥ శ్రీ॥ సర్ సికందరీగారిభవనమునకు వెళ్లి వారికుటుంబమువారిని పరామర్శచేసిరి.

బేగంషానవాజుగారికి రాజప్రతినిధికార్యసంఘములో సభ్యత

బేగముషానవాజుగారిపుడు రాజప్రతినిధి అనుగ్రహము నధికముగా బడయగలిగిరి. రాజప్రతినిధి బేగముగారిని తన కార్యసంఘములో ప్రచారణశాఖ సభ్యురాలుగా నియమించునని ఢిల్లీలో పలువురు తలచుచున్నారు. రాజప్రతినిధికార్యసంఘములో యిప్పటివరకును స్త్రీలెవరును సభ్యులుగా నియమించబడలేదు. మార్చు వెలుగారు 1943 వేసవిలో రాజప్రతినిధి కార్యసంఘ సభ్యతను వదలెదరని తెలిసినది. ప్రచారణశాఖను కూడ హోము మెంబరుకే వశపరచెదరనియును క్రొత్తగా ఆహారశాఖకొకసభ్యుని నియమించెదరనియును కూడ తెలిసినది. రాజప్రతినిధి కార్యసంఘములో అన్ని మతములవారి ప్రతినిధులును గూడ సభ్యులుగా నుండవలెను. వీటి నన్నిటిని గురించియును ఆలోచించి రాజప్రతినిధి క్రొత్తసభ్యులనందరిని వక్కసారిగానే నియమించునుగాన దాని కింకను కొంత ఆలస్యముకాక మానదనిగూడ తెలిసినది.

సర్ చోటూరాంగారు అభ్యర్థిగ నిలువరు

ప్రధాన మంత్రిపదవికి తాను అభ్యర్థిగ నిలచు ఉద్దేశములేదని నేడు సర్ చోటూరాంగా రొక ప్రకటన గావించిరి.

డాన్ పత్రిక సూచన

"ముస్లిముల జనసంఖ్య మిక్కిలి హెచ్చుగానున్న రాష్ట్రములో ఒక ముస్లిం ప్రముఖుడే ప్రధానిగా నుండవలెననియు సర్ ఫిరోజుఖాను నూనుగారు ముస్లీంలీగులో చేరి పంజాబు ప్రధానియగుట అన్నివిధముల ఉచితమనియు 'డాన్' పత్రిక సూచించుచున్నది.

అమ్మకము భారీగా జరుగుచున్నది

సంక్రాంతి అమ్మకములు

చీరలు, ధోవతులు, అంగవస్త్రములు, పర్టింగులు, తువాళ్లు, ప్రింటెడ్ గుడ్డలు, వగైరా, వగైరా.

మంచి స్టయిల్సులో నాణ్యమైన రకములు - అందమైన డిజైనులు మావద్ద శ్రేష్ఠమయిన దుప్పట్లు కలవు - వాటిని వాడిచూడుడు.

మా అమ్మకపు యెంపోరియములలో ప్రదర్శింపబడియున్నవి

1. 2/38 పైక్రాఫ్సు రోడ్, ట్రిప్లికేను, మద్రాసు.
2. 319, మెయిన్‌రోడ్, రాజమండ్రి.
3. 47-48, బజార్‌వీధి, బెజవాడ.
4. 11/471, మెయిన్‌రోడ్, తెనాలి.
5. ట్రంకురోడ్, నెల్లూరు.
6. 440, బెంగుళూరురోడ్, బళ్లారి.
7. ఇ. కృష్ణస్వామి సత్రంవద్ద, కర్నూలు.
8. 98, లాంగ్ బజార్‌రోడ్, వెల్లూరు.
9. 347, బజారువీధి, సేలం.
10. 10/81, బిగ్ బజార్‌రోడ్, కోయంబత్తూరు.
11. బజారువీధి, కుంభకోణము.
12. 13, తేరడి కడైవీధి, తిరుచునాపల్లి.
13. మిరాయిబజారు, కాలికట్.
14. 1, నవబత్ ఖానావీధి, మధుర.
15. స్టాల్-7, తిరునల్వేలి డిస్ట్రిక్టు యిండస్ట్రియల్ మ్యూజియం.
16. బి అండ్ సి మిల్సు ప్రదర్శనశాలలు, రత్తన్ బజారు, మద్రాసు.

మద్రాసు హ్యాండ్‌లూం వీవర్సు ప్రొవిన్షియల్ కో-ఆపరేటివు సొసైటీ, లిమిటెడ్,

1/159, హంటర్‌రోడ్, మద్రాసు.

పసిఫిక్ యుద్ధం:

గాలి గుమ్మటాల ద్వారా సప్లైలు

(*)

రేబాలు దాడి — శత్రునావల నష్టం

కిస్కాపై దాడి

వాషింగటను, డిశంబరు 28:—

నౌకాదళంవారి ప్రకటన యిట్లుగలదు:— గుడులు కనాలు దీవియందున్న తమ సేనకు సప్లయిలు గాలిగుమ్మటాలద్వారా దింపుటకు జపానువారు ప్రయత్నించిరి.

టసఫరోంగవద్ద అవి అగుపడినవి. గాలిగుమ్మటాలను జపానువా రుపయోగించుటకు యిదియే మొదటిసారి. అమెరికను 'గాలిసర్వం' విమానాలు పోయి, యీ గాలిగుమ్మటాలపై ఫిరంగులను ప్రేల్చినవి.

ఆదీవియందే కుకుంబోనా పురమునకు వాయువ్యంగానున్న బిబోకుపైగూడ అమెరికా విమానాలు బాంబులువేసి గుండ్లు ప్రేల్చినవి.

రెండు నౌకలు ముంచబడినవి

గుడలుకనాలునుండివచ్చిన జైవుబాంబరు విమానాలు న్యూజార్జియాయందు వంసనుకు దక్షిణంగానున్న శత్రునౌకను (3000) ముంచినట్లునిన్న ప్రకటించబడెను. ఆవైకుదీవి ప్రాంతానే 26వ తేదీన యింకో శత్రునౌక గూడ ముంచబడినట్లు యీవాళ తెలిసెను.

న్యూజార్జియాయందు మండాలో నౌక విమానాశ్రయంపై 26 వ తేదీ ప్రాతఃకాలం అమెరికా విమానాలు దాడిచేసి బాంబులు ఫిరంగులు ప్రేల్చినవి.

ఇతర రంగాలు

పైరుతి పశ్చిమకు మిత్రకేంద్రప్రకటన సోమవారం యిట్లు గలదు:—

రెబాల్:— మన బాంబరు విమానాలు రెబాల్ రేవుపై రాత్రి దాడిచేసి, నౌకలపై నూటికగొట్టినవి. హార్బరుమధ్యన 15000 టన్నుల నౌకప్రక్క తిరిగి పడినది. మరి రెండు గుడ్డునౌకలు 18,000 ట. మండిపోయినవి. ఇంకను ఎక్కువనష్టం కలిగియుండును. కాని బాగా అగుపడలేదు.

సెంటుజార్జెసుకాల్వయందు 8,000 నౌకపై బాంబుపడి పూర్తిగ మండిపోయినది.

బూనా: శత్రువుల చివర రక్షణ శ్రేణిని భేదించుటకు ప్రయత్నములు ఎక్కువగ జరుగుచున్నవి. కడిపైపున శత్రుఫిరంగి కేంద్రాలు వశపరచుకొన బడ్డవి. ఎడమవైపున శత్రురక్షణ శ్రేణి భేదించబడినది.

విమానయుద్ధం

జపానీసు రక్షకదళమునకు సహాయంగా 27 జీరో ఫైటరులు 15 డైవు బాంబువిమానాలను జపానువారు పంపిరి. కాని ఆవిమానజట్టునకు పైగా యింకను ఎత్తుగా ఎగురుచు అమెరికను క్రొత్త పి. 38 రకం విమానాలు 12 వచ్చి ఫిరంగులు ప్రేల్చి, 13 జపానులను 3 డైవు బాంబర్లను పడగొట్టినవి. మన

ఉచితము

బ్రిటిష్ న్యూగోల్డు ఆభరణాల యేజన్సీని తీసుకొంటే మీరు నెలకు రు 500 ల వరకు సంపాదించవచ్చు. డిజైను, అందం, రంగు, కాంతి వగైరాలలో ఆవి నిజమైన బంగారు వాటికి తీసిపోవు. ఒకజత చెవిపోగులు, రెండు ఉంగరాలు, రెండు జతలగాజులు, 4 తులాల బ్రిటిషు న్యూగోల్డు కలిగిన శాంపిలుసెట్టు పంపుతాము. యేజన్సీపరతులు క్యాటలాగు ఉచితము. L(2-65)

GOOD LUCK CO. (A.M.P.2)
30, Nisbet Road, Lahore.

వేలం అమ్మకము

నెల్లూరు జిల్లాబోర్డు యింజనీర్ ఆఫీసు

నెల్లూరు జిల్లాబోర్డు ఆఫీసులోనున్న యీ దిగువ యంత్రములు ది 22-1-43 వ తేదీన సాయంత్రం గం 3 లకు నెల్లూరు జిల్లాబోర్డు ఇంజనీరుగారి ఆఫీసులో, లోకల్ ఫండు ఆసిస్టెంటు యింజనీరుగారిచే బహిరంగముగా వేలం వేయబడును.

అసలు ధర.

1. క్రాబ్ రెంచి పుల్లీ బ్లాకుతో సహా 1 రూ. 145-14-0
2. ఎడ్లులాగు డ్రెడ్జరు 1 ,, 570-14-0
3. డైవింగ్ పరికరాలు 2 సెట్లు ,, { 2992-0-0 / 2982-0-0

వీటిని ఆఫీసుపనిచేయు యేరోజునైనా ఆఫీసుకాలములో పరీక్షించుకొనవచ్చును.

ఎన్. దురాని,
జిల్లాబోర్డు యింజనీరు, నెల్లూరు.

ప్రకటన

కాకినాడ కాపురస్తులు మాదిరెడ్డి

నారాయణరావు నాయుడుగారి కుమారుడు సుబ్బారావు, రంగన్నాయకమ్మగార్లు వారి తాలూకా రామచంద్రపురం తాలూకా పాలతోడు గ్రామజమీందారి జిరాయితీపల్లం రివిజను సర్వే నెం 89 రు పడమర యు 1-0 ట్లు నెం 88 రు పూరా యు 4-24 ట్లు నెం 85/1 రు తూర్పు యు 2-2 ట్లు నెం 92/2 రు యు 1-40ట్లు నెం 69/2 రు పూరా యు 3-31 ట్లు ఇరశి యు 11-97 ట్లు భూమిన్ని నాకు విక్రయించి ది 16-10-1942 తేదిని క్రయ అగ్రిమెంటు వ్రాయించి యిచ్చినారు. సదరు అగ్రిమెంటు అమలుచేయుటకు చిక్కుపెట్టుచున్నారు. సదరు అగ్రిమెంటు అమలు జరుపుకొనుటకు నేను సిద్ధముగా నున్నాను. గనుక సదరు భూములు యితరులు యెవరున్నూ కొనకూడదని యిందుమూలముగా అందరికి ప్రచురం చేయడమైనది. ఇట్లు:

మండపేట, 25-12-42. | రిమ్మలపూడి సుబ్బాజులు,

నోటీసులు

మద్రాసు స్మాల్‌కాజు కోర్టు

సూటు నెం. 8086 ఆఫ్ 1942

వాది:—దిల్ బహదూర్.
ప్రతివాది: కొట్టాదుర్గయ్య, నిజామురాష్ట్రం, భీమవరం తాలూకా, దూపల్లిగ్రామము.

ఇందుమూలముగా తెలియజేయున

దేమనగా, బాండుతాలూకు మీరు బాకియున్న రూ 295/-ల (అక్షరాల రెండు వందల తొంభై అయిదు రూపాయిలు) మొత్తము రాబట్టుకోటానికి చేసిన యీ పైదావా, ది 31-12-1942 తేది మూడవజడ్జి గారి సమక్షమున విచారణకు వాయిదా వేయబడినది. సదరు తేదీన మీరు హాజరుకానిచో యీదావా మీపరోక్షమున నిర్ధారణ చేయబడును.

పి. టి. పట్టాభిరామయ్య,
వాదితరపు అడ్వకేటు.

హిందూపురం తాలూకా, గణపతిపల్లిలో యుండే, పెద్దముత్తప్ప కుమార్డు, నారాయణప్ప పరం నోటీసు

మా క్లయింటు, అతని పినతండ్రి చిన్న ముత్తప్పయున్న, అవిభక్తులుగా యుండి, సదరు చిన్న ముత్తప్ప, పుత్ర సంతానములేక చనిపోయినానన్ని, వీరి జాయింటు కుటుంబపు ఆస్తులు యావత్తు, మా క్లయింటుకే సంక్రమించిన వనిన్ని, యిట్లు యున్నదిన్ని, సదరు చిన్నముత్తప్ప యొక్క భార్య ఆదెమ్మ సదరు ఆస్తిలో కొంత భాగము అన్యాక్రాంతము చేయు ప్రయత్నములో యున్నట్టు తెలియవచ్చినదనిన్ని, ఎవరైనను ఆమెనుంచి విక్రయములు కాని, ఆయకములుకానీ, చేయించుకొన్నచో సదరు ఆస్తులలో వారికి ఏలాటి హక్కున్న, కలుగదనిన్ని, యిందుమూలకముగా తెల్పబడినది.

పెనుగొండ 25-12-1942 } వి. వి. నారాయణ, వకీలు.

హిందూపురం తాలూకా, గణపతిపల్లిలో యుండే, పెద్దముత్తప్ప కుమార్డు, నారాయణప్ప పరం నోటీసు

మా క్లయింటు, అతని పినతండ్రి చిన్న ముత్తప్పయున్న, అవిభక్తులుగా యుండి, సదరు చిన్న ముత్తప్ప, పుత్ర సంతానములేక చనిపోయినానన్ని, వీరి జాయింటు కుటుంబపు ఆస్తులు యావత్తు, మా క్లయింటుకే సంక్రమించిన వనిన్ని. యిట్లు యున్నదిన్ని, సదరు చిన్నముత్తప్ప యొక్క భార్య ఆదెమ్మ సదరు ఆస్తిలో కొంత భాగము అన్యాక్రాంతము చేయు ప్రయత్నములో యున్నట్టు తెలియవచ్చినదనిన్ని, ఎవరైనను ఆమెనుంచి విక్రయములు కాని, ఆయకములుకానీ, చేయించుకొన్నచో సదరు ఆస్తులలో వారికి ఏలాటి హక్కున్న, కలుగదనిన్ని, యిందుమూలకముగా తెల్పబడినది.

పెనుగొండ 25-12-1942 } వి. వి. నారాయణ, వకీలు.

గంటలపంచాంగం

చిత్రభానుసం॥ మార్గశిర బ॥ అష్టమి 1942 సం॥ డిసంబరు 30 బుధవారం

బు॥ అ తె 6-31 ఉ ఫ ఉ 9-12 వర్జ్యం సా 5-40 మొ 7-18 కు.

బ॥ నవమి డిసంబరు 31 గురువారం

సు॥ న తె 6 0 హ ప 9 40 వర్జ్యం సా 5-40 మొ 7-16 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ డిసంబరు 29 తేది మంగళవారము

హిందూమహాసభ

అఖిలభారతీయ హిందూమహాసభకు వరుసగా ఆరుమార్లు అధ్యక్షుడుగ ఎన్నుకోబడటంచేత శ్రీ వినాయక దామోదర సావర్కరు గారంటే యావద్భారత హిందూ సంఘానికి ఎంతటి భక్తివిశ్వాసాలు, ఎట్టి గౌరవప్రపత్తులున్నవో వెల్లడి అయింది. కడచిన ఐదారేండ్లుగా హిందూమహాసభ దినదిన ప్రవర్ధమానమవుతూ, భారతరాజకీయ పక్షాల్లో నేడొక ప్రధానపక్షంగా పరిగణించబడుతున్నదంటే, ఇందుకు శ్రీ సావర్కరుగారి నాయకత్వమూ, కార్యదక్షతలు ముఖ్య కారణాలని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఒకవిధంగా హిందూమహాసభ కింతటి ప్రాముఖ్యం తెచ్చిపెట్టింది జిన్నాగారి నాయకత్వాన నడుస్తుండే ముస్లింలీగు అనే చెప్పాలి ఏ నాడు ముస్లింలీగు పాకిస్థాన్ సిద్ధాంతాన్ని ఆమోదించి, భారత దేశంయొక్క జాతీయతను భంగపరచటానికి తలపెట్టిందో, నాడు మొదలు ముస్లింలీగునెడల హిందువుల అనుమానాలు అధికమై, హిందూమహాసభా పతాకం కింద యావద్భారతీయ హిందూసంఘటన బలపడజొచ్చింది. జిన్నాగారు లేవదీసిన పాకిస్థానపు కేక పెద్దదైన కొద్దీ, అఖండ హిందూస్థాన వాదంతో దేశం యావత్తూ మారుమోగి పోతున్నది.

అందుచేతనే నేడు కాన్పూరులో జరిగిన 24-వ అఖిలభారతీయ హిందూమహాసభకు అధ్యక్షులైన శ్రీవినాయక దామోదర సావర్కర్ గారు ముఖ్యంగా పాకిస్థానాన్ని ప్రతిఘటించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పటంలో ఆశ్చర్యమేమిన్నీ లేదు. భారతస్వాతంత్ర్యాన్ని కాంక్షించని రాజకీయ పక్షమే లేదు. కాని, స్వాతంత్ర్యంతోబాటు భారతదేశంయొక్క ఏకజాతీయను పోషించటం కూడా భారత భావిభాగ్యాన్ని ఆశించేవారందరి ఆశయమై వుండాలి. జాతీయతను కోల్పోయిన తర్వాత భారతస్వాతంత్ర్యం ఎందుకూ కొరగాని దని శ్రీ సావర్కర్ గారన్న మాటలలో సత్యం లేక పోలేదు. పైగా, చిన్నచిన్న రాజ్యాలు ఏకమై పెద్దసమాఖ్యలుగ ఏర్పడవలసిన అవసరాన్ని నేటిసంగ్రామపరిస్థితులు ఒకవంక స్పష్టపరుస్తూన్నప్పుడే, ఏకఖండమైన భారతభూమి ఖండఖండాలుగ చేయబూనటం ఎంతటి అవిచార్యమో, ఎంతటి హానికరమో కొందరు గ్రహించలేక పోవటం దురదృష్ట మనక తప్పదు. సమగ్ర భారత జాతీయతకు దేశీయైకమత్యానికి భంగం లేనంతవరకు భాషాప్రయుక్తంగా గాని, ఆర్థిక, మిలిటరీ హేతువులను బట్టి గాని రాష్ట్రపునర్నిర్మాణం జరగటానికి శ్రీ సావర్కరుగారేమాత్రం ఆక్షేపించటంలేదు. భాషాప్రయుక్త రాష్ట్రపునర్నిర్మాణం భారతదేశం యొక్క పరిపాలనా సౌష్ఠవానికీ, భావ్యభ్యుదయానికీ తోడ్పడుతుందనే తొలినుండీ మా విశ్వాసం కూడాను. ఐతే, ఈవిధమైన రాష్ట్రనిర్మాణానికిన్నీ ముస్లింలీగు వారూ, తత్వక్షాభిమానులూ కోరే రాష్ట్ర స్వయంనిర్ణయాధికారానికిన్నీ సంబంధం ఎక్కడాలేదు. భారతదేశంలోని హిందువులకు, ముసల్మానులకు మతం వేరైనంతమాత్రాన వీరుభయులూ వేర్వేరు జాతులకు చెందినవారని జిన్నాగారనే వాదం ఏమాత్రం చరిత్రజ్ఞానం కలవాడికైనా నచ్చదు. చైనాదేశంలోని ప్రజలు భిన్నమతస్థులైనంతమాత్రాన వారందరూ ఒకేజాతికి చెందినవారు కాకుండాపోయినారా? ఇంగ్లండులోని కాథలిక్కులూ, ప్రొటెస్టెంటులూ ప్రత్యేకరాజ్యాలను కోరుతున్నారా? మతాన్ని బట్టి నేడు భారతదేశాన్ని విభజించినట్లయితే రేపు భాషనుబట్టి, ఆమర్నాడు మరొక కారణాన్నిబట్టీ, వున్న దేశాన్ని ఎన్నోముక్కలు చేయక తప్పదుకదా? హిందువుల హక్కులకు భంగం కలిగేమాట అటుండనిచ్చి, అటుతరువాత భారతదేశానికి ప్రపంచంలో ఏనాటికైనా మాననీయమైన స్థానం ఏర్పడుతుందా? ముస్లాములలో ముస్లింలీగు వారొక్కరుతప్ప, దేశంలోనితక్కిన అల్పసంఖ్యాక సంఘాలవారెవ్వరూ అరిష్టదాయకమైన ఈ విధానాన్ని హర్షించకపోవటం సంతోషించవలసిన విషయం. పాకిస్థానానికి హిందూమహాసభ ఎంత ప్రతికూలంగా వున్నప్పటికీ, దేశపరిపాలనా విషయాల్లో మహాసభ ముస్లింలీగుతోనూ, తదితర పక్షాలతోను చేతులు కలుపుటకు సంసిద్ధంగా వుండనటానికి బెంగాలు, సింధు మంత్రివర్గాలే నిదర్శనం.

కాంగ్రెసు, ముస్లింలీగులే గాక, భారతదేశంలోని సమస్త రాజకీయ పక్షాలు ఏకీభవించినప్పటికిన్నీ భారతదేశ పరిపాలనను భారతప్రజాధీనం చెయ్యటానికి బ్రిటిషు ప్రభుత్వం ఒక్కపెట్టున సమ్మతించదని శ్రీ సావర్కారుగారన్న మాటలకు ఆధారం లేకపోలేదు. అంతేకాదు, బ్రిటిషువారి చేతులలో అధికారం వుండేంతవరకూ భారతీయులలో కనిపించే విభేదాలు సమసిపోజాలవు

ఈడెను మాస్కో పోలేదు

లండను, డిసెంబరు 28:—

బ్రిటిషు విదేశాంగమంత్రి మాస్కో నగరం పోయి స్టాలిను మాలటావుగార్లతో ప్రసంగించుచున్నాడని జర్మనీవశమం దున్న పారిసు రేడియో సోమవారం ప్రకటించినది. ఈ వార్త కెట్టి ఆధారము లేదు. కేవలం అసత్యం.

పోర్చుగలంలో అమెరికా విమానాలు

లిస్బను, డిసెంబరు 28:—

మూడు అమెరికనువిమానాలు ఆదివారం నాడు పోర్చుగలులో ప్రమాదవశాత్తు దిగినవి — రెండు లిస్బను విమానాశ్రయమునందు, ఒకటి శాంటాక్రూజు సముద్రతీరమున. విమానాలకేమినష్టం కలుగలేదు. వైమానికులు నిర్బంధింపబడిరి.

జపాను అక్రమితచీనాలో ఆర్థిక దుస్థితి

లండను, డిసంబరు 28:—

జపాను ఆక్రమణయందున్న ఉత్తరచీనాయందు ఆర్థికదుస్థితి తీవ్రంగానుండి ప్రజలు జపాను ఉద్యోగులు తిండిలేక మాడుచున్నారని ఫైపింగునుండి వచ్చినవారు తెలుపుచున్నారు. మిలిటరీవారి కృత్రిమనోట్లు చెలామణియగుచు ధరలు విపరీతంగా పెరిగినవి. ప్రజలు తిండిలేక ఇండోచీనాకు పారిపోతున్నారు. జపాను ఉద్యోగులుకూడ బజీలీలు కోరుచున్నారు.

రష్యా యుద్ధము

అతి ప్రాముఖ్యస్థలముల ఆక్రమణ

కాటల్నికోవో ప్రదేశములో రష్యను విజయములు

రాస్టావుకు 80 మైళ్లదూరములో రష్యాసేన

మాస్కో, డిసెంబరు 28:—

స్టాలిన్గ్రాడు రంగంలో డాన్ - వాల్గా రష్యను బంధమును సైర్యతికిక్కనుండి జర్మనులు ఛేదింపదలచిన కాటల్నికోవో ప్రదేశములో రష్యనులు విజృంభించి అతి ముఖ్యస్థలములను పట్టుకొనినట్లు రాయిటరు ప్రత్యేకవిలేఖరివృత్తాంతములో కలదు.

జర్మనిసేనను రష్యనులు వెన్నాడుట

డాన్, వాల్గాలమధ్య 22 జర్మను డివిజనులను రష్యనులు చుట్టుముట్టి బంధించివేసిరి. ఈ రష్యను సైనికవలయమును బయటినుండి కాటల్నికోవో ప్రదేశమువద్ద ఛేదించుటకుగాను కొన్ని జర్మను సేనలు రాస్టావునుండి పోయెను. ఆ సేనలు మొదట కొంతవింకము చూపినను చివరకు రష్యనుల సమ్మెటపోట్లకు వెఱచి వెనుకకు పోవుచున్నవి. రష్యనులు వాటిని తరుముచు కొన్ని ముఖ్యమగు క్రొత్తస్థలములను పట్టుకొనుచున్నారు. స్టాలిన్ గ్రాడునుండి సైరు తిగా కాకసస్‌లోని క్రాస్నోడారు వరకు పోవు రైలుమార్గము కాటల్నికోవో మీదుగా పోవలసియున్నది. ఈ రైలుమార్గము మీదుగా కాటల్నికోవోను సమీపించిన రష్యనులు కాటల్నికోవోకు 15 మైళ్లు ఉత్తరమునన్నున్న నెర్ఖ్నియా బ్లాస్కాయని ఆక్రమించిరి. కాటల్నికోవోకు పడమర 25 మైళ్ల దూరములో డాన్ వంపు తూర్పు తీరముయొక్క దక్షిణభాగమునన్నున్న పోటియాన్మిన్స్కాయను, కాటల్నికోవోకు 22 మైళ్ల తూర్పున కలాముక్ బయలు ప్రదేశమున గల పార్కుటోవ్‌స్కాయని సమీపించిరి. జూకోవు చిలికోవులు వారికి పట్టుపడిన సంగతిని న్నటి వార్తలలోనే కలదు. పారిపోవు జర్మనులకు కలుగుచున్న నష్టము అపారము.

శత్రువ్రయత్నములు వ్యర్థమైనవి

డాన్-వాల్గా చుట్టు నున్న ఈ రష్యను సైనిక వలయమును బయటినుండి ఛేదించు శత్రుప్రయత్నము ఈరీతిగా వృథాయగుటతోపాటు శత్రువుకు చాలానష్టకరముగా పరిణమించినది. రాస్టావునుండి తూర్పుగా ఇచ్చటికి జర్మనుసేన లెంతత్వరగావచ్చెనో అంతత్వరగా పడమరగాను సైరృతిగాను పారిపోవుచున్నవి. కొన్నిసేనలు చిక్కుపడుచున్నవి.

ఈ శత్రుయత్నము విఫలమగుటవల్ల డాన్ వంపుకును వాల్గాకును మధ్య ఇరికిపోయిన 22 జర్మను డివిజనులకు బయటినుండి సహాయమువచ్చి విముక్తి కలుగనునటకలలోనివార్త. బోనులో ఇమిడినట్లున్న ఈ డివిజనులపై దాడివెడలి వాటిని సర్వనాశనమొనరించుట కింకను రష్యనులు మొదలుపెట్టలేదు. కాని వలయాకారముగా నున్న రష్యనుసేనలు అచ్చటచ్చట ముఖ్యస్థలములనుపట్టుకొని అందుకు వలయశక్తి సంపాదించుకొనుచున్నవి.

నష్టములుచేర్చు విమానాల విధ్వంసనము

డాన్-వాల్గా బంధములోని శత్రుసేనలకు విమానాలమీదనైనను సప్లయిలు వచ్చుటలేదు. సప్లయిలు కొనివచ్చు విమానముల నాశకమును రష్యనులు పడగొట్టుటవల్ల ఇందుకుగాను ఇంకను విమానములను వృథాపరచుకొనుటకు శత్రువు సాహసించుటలేదు. అదికాక, వాతావరణస్థితియు విమాన సంచార యోగ్యముగాలేదు.

రష్యను పురోగమనము

ఒక్క రోజులో రష్యను లిచ్చట 16 మైళ్లు ముందుకు పోయిరి. కడచిన 4 రోజులలో 50 మైళ్లు ముందుకు పోయిరి. సరభ్రసముగా పారిపోవుచున్న తమసేనలపై, తరుముకొని వచ్చు రష్యనుసేనలు దూకకుండ, మధ్య అడ్డుపెట్టుటకై శత్రువు కొంత సేనను అచ్చటచ్చట నుంచెను. ఒక్కరోజులో రెండు వేల మంది జర్మనుసైనికులు హతమైరి. ఇచ్చట 16 రోజులలో 17 వేల మంది జర్మనుసైనికులు మరణించినట్లు లెక్క తేలినది.

నగరంలో

స్టాలిన్‌గ్రాడు నగరములో ఉత్తరభాగమున ఫ్యాక్టరీల ప్రదేశంలో, శత్రురక్షణలు కొన్ని భగ్నము చేయబడినవి.

వరోనెజు రంగం

మిల్లెరోవోనుండి దక్షిణముగా వచ్చిన రష్యనుసేనలు రాస్టావుకు 80 మైళ్ల దూరములోనున్నవి. స్టాలిన్గ్రాడు రంగము వరోనెజురంగ దక్షిణభాగం రాస్టావురంగము కలసి అఖండమగు యుద్ధరంగములుగా మారినవి. రాస్టావుకు 80 మైళ్లదూరమున రష్యనులాన్న ప్రదేశములో శత్రురక్షణలు బలహీనముగానున్నవి కనుక రాస్టావుపరకు త్రోసుకొనివచ్చుట రష్యనులకు సులభము. ఈ ప్రదేశములో శత్రుసేన చాలాచోట్ల చుట్టివేయబడెను. చలి, మంచు జర్మనులు ఒకచోటినుండి ఒకచోటికి సప్లయిలు జేరవేయుటకే యొక్కువ ఆటంకముగా నున్నవి. కాని రష్యనుపురోగమనమును అంతయొక్కువగా ఆటంకపరుచుట లేదు.

యుద్ధ ప్రదేశములు

వరోనెజురంగ దక్షిణభాగమున డాన్ వంపు పడమటితీరమునకు 10 మైళ్ల పడమర వడియస్కీయను, బిరియుకోవును రష్యనుల స్వాధీనమైనవి.

ఇంకను పడమర షిర్నదికి ఉభయతీరములమీద యుద్ధము కొనసాగుచున్నది.

ఇంకను పడమర వరోనెజు - రాస్టావు రైలుమార్గముమీదుగా రాస్టావుకు 80 మైళ్లు ఉత్తరమువరకు రష్యనులు రాగలిగిరి.

రష్యను పురోగమనమును ఆలస్యమొనరించుటకుగాను శత్రువు తాను పారిపోవు మార్గములో విశేషముగా ప్రేలుడు మందు గనులను నాటుచున్నాడు.

ముఖ్యస్థలము పట్టుబడుట

షిర్నదికి పడమటిఒడ్డున సోలెనిట్సీను ముఖ్యమగు పట్టణమునుండి జర్మనులు తరిమివేయబడిరి. ఇది స్టాలిన్ గ్రాడు - లిఖయా రైలుమార్గమునకు సమీపము. సురోవికినోకు 26 మైళ్లదూరము మాత్రమే.

లెర్తోవో రైలుస్టేషను కూడ జర్మనులు పోగొట్టుకొనిరి.

మాస్కోరంగం

వరోనెజురంగంలో గుమిగూడి యున్న రష్యను సేనలలో కొన్నిటిని మాస్కోరంగమున కాకర్షించుటకై మాస్కో రంగములోని కాలూగాకు పడమర తాము యుద్ధము ప్రారంభించినట్లు జర్మనులు బయటపెట్టిన వార్తలు అబద్ధమని రష్యనులు చాటిరి. వరోనెజురంగంలో చావుదెబ్బలు తినుచున్న శత్రువు అట్లు చేసినను చేయవచ్చునుగాని అందువల్ల ఫలితముండనేర దని రష్యను వార్తాసంఘము ప్రకటించినది.

కాకససురంగం

కాకససురంగంలో శత్రు తిరోగమనములు తూర్పుభాగమున నాల్చికుపద్దను పడమటిభాగమున టుయాప్సేవద్దను బాగాప్రారంభమైనట్లు వార్తలలో కలదు. జర్మనులు తేరుకొను అవకాశము కనుపించదు. జర్మను విమానములు కొంత సంరంభము చూపుచున్నను ఫలితము కలుగుటలేదు.

స్మాలెన్స్క్ రంగం

స్మాలెన్స్క్ రంగములో వెలికీల్యూకీ ప్రదేశములోను, రెజెవు - వెలికీల్యూకీల మధ్యను రష్యనుల ప్రతాపమువల్ల శత్రుసేనలకు కలగుచున్న నష్టము అపరిమితము. శత్రువుకేవెఱపు పుట్టించుచున్నది.

చలికాలం - జర్మనుల దుస్థితి

అన్నిరంగములలోను మంచువల్లను చలివల్లను శత్రుసైనికులు మొద్దుబారి జడత్వము వహించి యున్నారు. వారి కెక్కడలేని బద్ధకము కలుగుచున్నది. అటు ఇటు కదలిన ఈ మత్తు వదలిపోవును కాని భూమిని కప్పివేయుచున్న మంచులో వారు కదలలేకున్నారు. వారికి చాలాచోట్ల గుడిసెలు మాత్రము నివాసస్థలములుగా నున్నవి. చోటులేక గుడిసెలలో సైనికులు మొత్తములుగా నిలిచి యుండియే నిద్రపోవుచున్నారు. తినేఅన్నము త్రాగేనీరు నిమిషములో చలికిగడ్డకట్టిపోవుచున్నవి. బట్టలతుకుకొనుటకు నీరు లేదు. ఇదివరకు చలికాలములోకన్నా ఈ చలికాలములో జర్మనులస్థితి ఏవిధముగానున్నదనుటకు వీలులేదు.

గిరాడ్, డిగాలి ప్రకటనలు

(1-వ పేజి తరువాయి)

గిరాడు అడ్మిరలు డార్లను స్థానానే రావటంలో ప్రధాన సేనాని కార్యాలతోబాటు యింతో పనిచేయవలసి వున్నది. జెనరలుగిరాడు, జెనరలుడీగాలీ కలసినందువల్ల ఫ్రెంచి సామ్రాజ్యంలో రెండుభాగాలు ఉత్తరోత్తర కలిసి ఒడంబడిక చేసుకోటానికి అవకాశాలు లేకుండా పోతయ్యేమో అనే ఆలోచనలు ప్రస్తుతం ఫ్రెంచి జాతీయ సేనలవారు రానీయటం లేదు.

డీగాలీ అమెరికా ప్రయాణం

ఇంకా అనుకొన్నప్రకారం జెనరలు డీగాలీ జెనరలు కాట్రూతో కలిసి రూజ్వెల్టు అధ్యక్షుని చూడవచ్చు ననుకొనుచున్నాడు. కాని ఉత్తరాఫ్రికా వ్యవహారాలమూలంగా యీ అమెరికాప్రయాణం ఆలస్యం గావచ్చు. జెనరలు డీగాలీ ఉత్తరాఫ్రికాకు పోవచ్చు. అందు కింకా ఏర్పాట్లు జరిగినట్లులేదు అయితే 1940 జూనునుంచి ఫ్రెంచి ప్రజలంతా యేకమై యుద్ధంలోగెలిచి ఫ్రాంసుకు స్వాతంత్ర్యం లభించేటట్లు చేయాలనే ఆలోచన మాత్రం కలిగింది.

కార్డెలుహల్ ప్రశంస

వాషింగ్టను, డిసెంబరు 28:—

అమెరికా సం॥ రా॥ సెక్రెటరీ ఆఫ్ స్టేటు కార్డెలుహల్ గారు జెనరలు గిరాడు నియామకంమీద ఒకప్రకటన చేస్తూ ఆయన ప్రపంచంలో పేరు పొందిన సైనికాధిపతులలో ఒకరనిన్ని, ఆయననియామకం బాగున్నదనిన్ని, అందరికీ యిష్టంగా ఉండునని తమ నమ్మక మనిన్ని చెప్పిరి. ఆయనసైనిక నాయకత్వాన ఫ్రెంచివర్గాలవారందరున్ను యేకమై సర్వత్ర ఫ్రెంచి స్వాతంత్ర్యం పునరుద్ధరింపబడి మిత్రవిజయమునకు తోడ్పడగలదనిన్ని వారు ఆశించిరి.

ఫ్రెంచి ప్రతినిధులతో సంభాషణలు అనుకూలంగా నున్నట్లును పత్రికాప్రతినిధులతో ఆయన చెప్పెను.

జెనరలు గిరాడు—వీషీనిర్ణయం

జెనరలు గిరాడు ఫ్రెంచి జాతీయతను రద్దుచేయుచు విషీప్రభుత్వం నిర్ణయించినట్లు విషీరేడియో యీ రాత్రి ప్రకటించెను.

డార్లను హంతకుని విచారణ

ఆల్జీర్సులోని అనిర్వచిత పరాసు అధికారవర్గమే జడ్జిగానూ, జ్యూరీగానూ, ఎగ్జిక్యూషనరుగను డార్లన్ హంతకుడు అనామకవ్యక్తిపట్ల వ్యవహరించెనని లండనులోని రాజకీయవర్గాలవారు అలజడి చెందుచున్నారు. డార్లన్ తంతు అంతా ఫ్రెంచివారికి సంబంధించినదేగాక యావత్ మిత్రమండలికి సంబంధించినదని అనుకుంటున్నారు. ఈ విషయంలో ఏంజరిగినా డార్లన్ పాత ఇంపీరియల్ కాన్సిలుకుగాక అంగ్లేయులకు అమెరికనులకు మంచిగాని చెడుగాని చుట్టుకుంటుంది. రహస్యంగా జరిపిన ఈ విచారణవల్ల సందేహాలు మరింతహెచ్చాయి. పార్లమెంటు వారీవిషయమై వివరాలు ఖచ్చితంగా తెలుసుకోగోరుతారు. మిత్రమండలి అధికార్లను సంప్రదించినదీ లేనిదీ విచారణ వ్యవహారమంతా రహస్య తంతుగా నడవటంవల్ల ఇంకా స్పష్టంగా లేదు.

హంతకు డెవరు

డార్లన్ హంతకుడు డారియట్ పక్షానికి చెందిన సూపర్ ఫాసిస్టు, సూపర్ నాజీపార్టీ పాప్యులర్ ఫ్రాన్సిస్‌కు చెందినవాడై యుండాలి. ఉత్తరాఫ్రికాలో ఈపార్టీ బలవత్తరంగాఉంది. వీనికినికేంద్రస్థానం ఆల్జీర్సు. డార్లన్ హంతకుడు డారియట్ మనిషే గనుక అయితే శత్రువుకు కూర్చువార్లకు చెందిన ఈ ముఠావాళ్ల విషయమై మిత్రపక్షము వాళ్లు జాగ్రత్తగా ఉతడాలి. ఫ్రెంచి విషయము అంతసైనిక విషయముగా గాక మిత్రవ్యవహారంగానూ, బ్రిటిషు సలహాదార్ల సలహాలతోనూ నడచే సమయం రాలేదా అని కొంద రడుగుచున్నారు

డార్లను బావుటాతో డీగాలీ తగాదా పరిష్కారమై పోయినట్లే.

ట్యునిషియా యుద్ధం-వర్షంవల్ల ఆగిపోవుట

ఉత్తరాఫ్రికా యుద్ధరంగాలలో వర్షము గాలివల్ల యుద్ధమేమి జరగటంలేదని జైనరలు ఎల్సను హోవరు తెలియజేసినట్లు ఉత్తరాఫ్రికానుంచి వచ్చినవార్తలలో గలదు. అననుకూల పరిస్థితులలోను తనసేనలు పోరాడుచున్నవిధము నాయన ప్రశంసించెను. వర్షాధిక్యంచేత బ్రిటిషు అమెరికను రంగాలలో యుద్ధం కొద్దిగా ఉన్నా దక్షిణంగా పాంటుడుఫాను ప్రదేశంలో ఫ్రెంచివారు పోరాడుచుండిరి.

ట్యునిషియాలో నేలమీద పహారాచర్యలలో పోరాటము మాత్రము జరుగుచుండెను. వర్షం కొంత ఆగినా నేల బురదతో జారుతున్నది.

విమానదాడులు

ట్యూనిసు రేవుపై పెద్దదాడి జరిగెను. ఎలెక్ట్రికు రైల్వేడిపో మంచిదెబ్బ తినెను. ట్యూనిసు-బిజర్టా కైవారాన్ని రక్షించుటానికి జర్మనులు పెద్దటాంకులను ఉపయోగించుచున్నారు.



నూనె గోవిందరాజులు శ్రేష్ఠిగారు, చీరాల.

వీరు నూనె శివయ్యగారి కుమారుడు. చీరాలలో ఇటీవల జరిగిన దోపిడుల సందర్భమున నష్టపడినవారికి విశేషముగ సహాయము చేసి ఇతరులకు మార్గదర్శియైన దాత.

(స్వ. వి. చీరాల)

టెండరు నోటీసు

మద్రాసు కార్పొరేషను

ఈ దిగువ తెల్పిన కట్టడపుపనులకు ది 1943 సం॥ జనవరి 11 వ తేదీ మధ్యాహ్నం గం. 3 లకరకు మద్రాసు కార్పొరేషను కమీషనరుగారిచే టెండర్లు తీసుకొనబడును.

(1) 22 వ డివిజను, అమంజికరైయొక్క ఆర్. ఎస్. నెం. 8 లోని కీల్పూర్ స్మశాన భూమిలో రాతితో ప్రహరీగోడ కట్టుటకు, రాళ్లతో గేటు స్తంభములు కట్టి, నాటు కొయ్య పానల్సతో గేట్లు నిర్మించుటకు టెండరు డిపాజిట్టు రూ 300/-. పనియొక్క ఉజ్జాయింపు విలువ రూ 12,750/-

(2) 38 వ డివిజను, త్యాగరాయ నగర్‌వద్ద రోడ్లజంక్షన్లవద్ద, 50 అడుగులు, 40 అడుగుల వంతెనలు కట్టుటకు టెండరు డిపాజిట్టు రూ. 125/-. పనియొక్క ఉజ్జాయింపు విలువ రూ. 4503/-

ప్రతి ఐటంగద్ద తెలిపిన మొత్తమును, కార్పొరేషను ఖజానాలో టెండరుడిపాజిట్టుగా చెల్లించి, సదరు చలానాను ప్రతి టెండరుతోను జతపర్చవలెను. టెండర్లు తెరచు కాలమున రోక్కముగాని, చెక్కుగాని లేక పరిష్కారంగాని అంగీకరింపబడదు.

అచ్చువేయబడిన టెండరు, అగ్రిమెంటు వగైరా ఫారములకు ఇంజనీరుశాఖద్వారా కాపీ 1-కి రూ. 5/- చొ॥ చెల్లించి తీసుకొనవచ్చును.

తక్కువదిగాని యే టెండరునుగాని అంగీకరించుటకును యెట్టి కారణమును నిరూపింపకయే అన్ని టెండర్లను తిరస్కరించుటకును కమీషనరుకు హక్కు కలదు.

రిప్పన్ భవనములు 24-12-1942. } ఒ. పుల్లారెడ్డి, కమీషనరు.

లిబియాయుద్ధం

వాడీ చెబీరులో సంఘర్షణ

సర్టికి పశ్చిమంగా శత్రువుపై అష్టమసేన

కైరో, డిసెంబరు 28:—

సోమవారం మధ్యప్రాచ్యయుద్ధ ప్రకటనలో యిట్లు గలదు:—

నిన్న మనసేనలు వాడీచెబీ యెల్‌చెబీరు ప్రదేశంలో శత్రుసేనలను కలుసుకొనెను.

ఈ ప్రాంతంలో అష్టమసేన పారిపోతున్న ఆక్సిసుసేనను కలుసుకోటంవల్ల అష్టమసేన పురోగమనం కొంచెం మందంకావచ్చు.

ఈ వాడీచెబీరుప్రదేశం సర్టికి పడమరగా 40 మైళ్లదూరంలో ఉంది. దగ్గర దారి 80 మైళ్లే ఉంటుంది.

విమానదాడులు

సర్టిప్రదేశంలో పహారాచర్య లెక్కువగ జరిగినట్లు ఇటలీప్రకటనలో గలదు.

నిన్న ట్యూనిసు సూసీలేవులపై దాడి జరిగెను. ఒక శత్రువావ ముక్కలు ముక్కలయ్యెను.

ప్యారిస్ ఖాళీ

10 లక్షలను పంపివేయుటకు ఆలోచనలు

బర్లిను, డిసెంబరు 29:—

